ప్రజాశక్తి
మంగళవారం 18 ఫిబ్రవరి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మున్సిపల్ పాఠశాలల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ మేనేజ్మెంట్ లో ఉన్న రూరల్ మున్సిపల్ పాఠశాలలను అర్బన్ నియోజకవర్గంలో ఉన్నటువంటి పాఠశాలలతోపాటుగా అభివద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ కోరుతూ ఆర్టిఎ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం అర్బన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో గౌరవనీయులు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివద్ధి శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఖాజా రహంతుల్లా,కోలా కిరణ్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీల ధర్నా

హామీలను అమలు చేయాలి ○అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనిన్ డిమాండ్



నెల్లూరులో జరిగిన ధర్నా మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు

గత ప్రభుత్వ హయాంలో అంగన్ వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని, వేతనాల పెంచాలని కోరుతూ గత ఏడాది 42 రోజుల పాటు చేసిన సమ్మె సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా సిడిపిఒ కార్యాలయాల ఎదుట ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా చేపట్టారు. నగరంలో నూతన జిల్లా పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సిడిపిఒ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు బైటాయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నాకు మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. వారు మాట్ల డుతూ రాష్ట్రంలో పేదలు, గర్భిణులు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు అందజేయకపోయినప్పటికీ రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారన్నారు. 2019 నుంచి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచే ఆలోచన చేయలేదన్నారు. కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలి. గ్రాట్యూటీ అమలుచెయ్యాలని, రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలుచెయ్యాలని, సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయడంతోపాటు సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్ ,నగర అధ్యక్షులు అత్తిమూరి శ్రీనివాసులు, ఎస్.కె షాహీనా బేగం, అంగన్వాడి నాయకులు నాగభూషణమ్మ , సంపూర్ణమ్మ ,కామాక్షమ్మ , మల్లెమ్మ ,రజిని , కొండ శాంతి, రత్నమ్మ , కుమారి, సారమ్మ, రమాదేవి , ఉష, సిఐటియు నాయకులు కే కష్ణమూర్తి, ఎస్ కే రియాజ్ , హజరతయ్యా , అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ప్రజాశక్తి-కందుకూరు :

అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ కందుకూరులో సోమవారం ధర్నా జరిగింది. యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంగన్ వాడీల వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని రాష్ట్ర పిలుపులో భాగంగా కందుకూరు పట్టణంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. అనంతరం కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా చేశారు. ఈ ధర్నాకు కందుకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యదర్శి ఎస్ కే రహమతుల్నిసా అధ్యక్ష వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కే సల్మా మాట్లాడుతూ సమ్మె కాలంనాటి హామీలని అమలుపరచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌర వాధ్యక్షులు ఎస్‌ఏ గౌస్(సిఐటియు) మాట్లా డుతూ ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం 42 రోజుల సమ్మె జరిగే సందర్భంలో అంగన్వాడీల వద్దకు వచ్చి మీరు న్యాయమైన పోరాటం చేస్తున్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన అర్జీని అధికారులకు అందజేశారు. కందుకూరు అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆరు సెక్టార్ల నుండి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కందుకూరు ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు ఎస్సీ గౌస్, సిఐటియు నాయకులు డిఎం రాయుడు, ఎస్కే జరీనా, శశి, కేశవ కుమారి, రాధా, భారతి, మస్తానమ్మ పాల్గొన్నారు.



కందుకూరులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

తడి చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి- నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలో చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థా లను వేయరాదని ప్రజలలో అవగాహన పెంచుతూ వివిధ రూపాల్లో ఇప్పటివరకు నగరపాలక సంస్థ కమిషనర్ సందేశాలను అం దించారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలలో స్థానిక ప్రజలు తమ సమీపంలోని ఏదో ఒక ప్రాంతాన్ని బహిరంగ వ్యర్థాలు వేసే ప్రాంతంగా మార్చు కుని, వ్యర్థాలను ఆరుబయట వేయటాన్ని అలవాటుగా కొనసాగిస్తూ వస్తున్నారు. అన్ని ప్రాంతాలలో ప్రధానమైన సమస్యగా మారిన ఈ అంశాన్ని పరిష్కరించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వినూత్నమైన ఆలోచన చేశారు. ఆలోచనలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యకుండా ఆయా ప్రాం తాలను నీళ్లతో కడిగి, పరిసరాలను శుభ్రపరిచి, రంగవల్లులతో, పూల మొక్కలతో తీర్చిదిద్దుతున్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

మంత్రి నారాయణ

నెల్లూరు :రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సోమవారం ఆయన ఇక్కడ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ ద్వారా ప్రజలకు ఎక్కువగా రోగాలు వస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 2014-19లో తమ ప్రభుత్వ హయాంలో విశాఖ, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయగా, మరో 10 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యం చేయడంతో పనులన్నీ ఆగిపోయాయని చెప్పారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్రతిరోజూ 6700 మెట్రిక్ టన్నుల చెత్త వస్తుందన్నారు. సమీపంలోని



అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు.

క్రీడా మైదానం అభివృద్ధికి చర్యలు

ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం సంతపేటలోని నగరపాలక సంస్థ ఆదర్శ పాఠశాల (గుంటబడి) క్రీడా మైదానాన్ని అభివద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం సంతపేటలోని ఆదర్శ పాఠశాల క్రీడామైదానాన్ని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సిందే..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

భారత్ పెట్రోలియం పంట పొలాల్లో చేపడుతున్న పైప్ లైన్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాల్సిందేనని వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ముత్తుకూరు మండలం ఆదాని కృష్ణపట్నం పోర్టు నుంచి తోటపల్లిగూ డూరు మండలం మీదుగా హైదరాబాదుకు భారత్ పెట్రోలియం సంస్థ గ్యాస్ పైప్ లైన్ నడపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పేడూరులో పచ్చని పైర్లు ధ్వంసం అయ్యాయి. దాంతో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నేతలు మంగళం పుల్లయ్య ధ్వంసమైన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంగళ్లం పుల్ల య్య మాట్లాడుతూ రైతులు వరి కోతలు పూర్తి చేసే వరకు పైప్ లైన్ నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. కోతలు పూర్తయిన తర్వాత పైప్ లైన్ వేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. పైప్ లైన్ నిర్మాణం వల్ల దెబ్బతిన్న పొలాల బాధిత రైతులకు వెంటనే నష్ట పరిహారం అందివ్వాలన్నారు. 2013 భూ సేకరణ చట్టం కింద ఇచ్చిన పరిహారం కాకుండా 2024-25ను పరిగణలోకి తీసుకొని బాధిత రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ విధంగా పరిహారం ఇవ్వకపోతే ఆందోళన చే పడతామని హెచ్చరించారు. పంట పొలాల్లో పైప్ లైన్ కంపెనీ చర్యలను తీవ్రంగా ఖండించారు. అన్నదాతలను ఇబ్బంది పెట్టడం సరికా దన్నారు. పైప్ లైన్ వేయడం ఆపకపోతే భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం ఆందోళ నతో పైప్ లైన్ నిర్మాణం పనులను భారత్ పెట్రోలియం సంస్థ తాత్కాలికంగా పైప్ లైన్ నిర్మాణం పనులు నిలిపి వేసింది. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పులిగండ్ల శ్రీరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళం పుల్లయ్య సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా వ్యవసాయ కార్మిక సం ఘం మండల కార్యదర్శి పచ్చ మధు, మండల కమిటీ సభ్యులు ఉంద్రాళ్ళ శీనయ్య, మోచర్ల రాజయ్య వేగూరు వెంకయ్య, గంధం వెంకటేశ్వర్లు,కాల్తీ రెడ్డి రమణమ్మ, కందిపాటి రమణమ్మ, ప్రభావతమ్మ, బొచ్చు చిన్నయ్య, వ్య వసాయ కార్మిక సంఘం కార్మికులు, సిపిఎం ప్రతినిధులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న నాయకులు



సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్

నూతన నిర్మాణాలకు అనుమతులు

నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు విధుల్లో నిబద్ధతను ప్రదర్శిస్తూ, తమ పరిధిలోని నూతన నిర్మాణాలను గుర్తించి, ఆయా నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 41 డివిజన్ కోనేటి మిట్ట, సిఎన్ఆర్ ప్లాట్స్, వాకర్స్ రోడ్డు, శివాలయం సెంటర్, ఇరగాలమ్మ గేట్ సెంటర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులతో కలిసి పర్యటించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, రెవెన్యూ విభాగం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులుపాల్గొన్నారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యా విధానాన్ని విఘాతం కలిగించే 117 జిఒను రద్దు చేయాలని.. ఉర్దూ స్కూళ్లను బలోపేతం చేయాలని కోరుతూ ఆవాజ్ ఆధ్వర్యంలో నగరంలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ రఫీ, షేక్ రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు. .విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దానికి 117 జిఒ రద్దు కోరుతూ, ఉర్దూ మీడియం బలోపేతం చేయాలని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేటి ఉదయం పూలే విగ్రహం వద్ద ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. విద్యారంగా నిపుణులు, మేధావులు ప్రజాసంఘాల, నాయకులు, కార్యకర్తలు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్‌సిడి-సిడి 3.0 స్క్రీనింగ్ కార్యక్రమం పక్కాగా పూర్తి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు వి.సుజాత తన సిబ్బందికి పిలుపు నిచ్చారు.సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో యుపిహెచ్‌సి డాక్టర్లకు, ఆరోగ్య సిబ్బందికి ఈ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బందినుద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్ సి డి - సి డి 3.0 స్క్రీనింగ్ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, పట్టణ ప్రాంతములో ఎన్ సి డి - సి డి 3.0 స్క్రీనింగ్ లక్ష్యమును త్వరిత గతిన సాధించుటకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. డి ఐ ఓ డాక్టరు ఏ ఉమామహేశ్వరి, డి పి ఎం ఓ డాక్టరు ఎం రమేష్, ఎన్ సి డి పి ఓ డాక్టరు వై యశ్వంత్, డెమో కె కనక రత్నం , ఎస్ ఒ కె. సహన ఉన్నారు.

పన్ను వసూళ్లకు ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, వంద శాతం లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూర్య తేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో వారాంతపు సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి ప్రతి కార్యదర్శి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఈ.ఈ. శేషగిరిరావు, డి.ఈ.ఈ.లు, ఏ.ఈ.లు,వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

'ఉపాధి'లో అవినీతిని అరికట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఉపాధి హామీ పనులపై నిఘా పెంచాలని, గ్రామస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్ నియామకాలను రిజర్వేషన్ల ప్రాతిపదికపై ఎన్నిక చేసి తద్వారా అవినీతిని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌ను వినతిపత్రం అందజేశారు. జూగుంట పెంచలయ్య, వరలక్ష్మి, ధనమా, రత్నంపాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను తక్షణ పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధికారులకు సూచించారు .సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కషి చేయాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 172, మున్సిపల్‌శాఖకు సంబంధించి 48, పోలీసు శాఖకు సంబంధించి 60 , సర్వే 72 పంచాయతీరాజ్‌శాఖ 29 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి.

గ్యాస్ పైప్లైన్ నిర్మాణంతో అవస్థలు

టీపి గూడూరు మండలం పేడూరు గ్రామ రైతులు తమ పొలాల మధ్యలో బిపిసిఎల్ కంపెనీ వారు గ్యాస్ పైప్లైన్ నిర్మాణం కోసం 18 మీటర్ల వెడల్పున గుంటలు తీసి పొలాలను పాడు చేస్తున్నారని తెలియపరుస్తూ, రైతుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా విన్నవించుకున్నారు. మ హా త్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో యంత్రాలను వినియోగించరాదని చట్టాలు తెలియజేస్తున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదని, కూలీలకు ఉపాధి కల్పించాల్సిన ఈ పథకం కాంట్రాక్టర్లకు వరంగా మారిందని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వైసిపి పంచాయతీ రాజ్ విభాగ నేతలు కోరారు



అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

కార్పొరేషన్ కార్యాలయంలో..

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారుఅదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గహాలను నూతన లబ్దిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డి.సి.పి పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి చట్టపరంగా న్యాయం చేస్తామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి ఎస్‌పి హాజరైయ్యారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా 93 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించామన్నారు. బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల్లో ప్రధానంగా సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగా వకాశాలు కల్పిస్తామని కొంత మందికి నమ్మకంగా మాటలు చెప్పి నగదు తీసుకొని మోసం చేశారని, ప్రభుత్వ ఉద్యోగావకాశం కల్పిస్తామని నమ్మించి నగదు తీసుకొని ఇబ్బంది పెడుతున్నారంటూ ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదుల అందాయన్నారు. మహిళా స్టేషన్ డిఎస్‌పి రామారావు, ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

చెప్పిన పనులు చేస్తాను..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.382 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకే రోజు 105 పనులకు శంకుస్థాపన చేయడం దేశ చరిత్రలో జరగలేదన్నారు. అందుకు సహకరించిన చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ , లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. చేపడు తోన్న పనులు నాణ్యతతో చేస్తామని ఎక్కడైనా జరగకపోతే తనకు ఫిర్యాదు చేయా లన్నారు. మూడు ప్రధానమైన డిమాండ్లు మిగిలే ఉన్నాయని, తప్పకుండా వాటిని సాధించుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ మేయర్ ఎన్. భానుశ్రీ, షంషుద్దీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-కందుకూరు : వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 4 లోని ప్రభుత్వ భూములను ఆక్రమించిన ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని, ఆక్రమణలను తొలగించాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు సామాజిక కార్యకర్త షేక్ హుస్సేన్ సోమవారం సమర్పించిన వినతిలో పేర్కొన్నారు. అయ్యవారిపల్లె రెవిన్యూ పరిధిలో ని సర్వేనెంబర్ 4 లో ప్రభుత్వ భూమి ఉందని, మాలకొండ దేవస్థానం కు కూ త వేటు దూరంలో ఉన్న ఈ భూములు అత్యంత విలువైనవి. ఇదే సర్వే నెంబర్ లోని మరికొంత ప్రభుత్వ భూమిని డబ్బు, రాజకీయ, పలుకుబడి కలిగిన వ్యక్తులు ఆక్రమించి ఏకంగా అనధికారికంగా ప్లాట్లు వేసి, అగ్రిమెంట్లు ద్వారా విక్రయాలు కూడా జరిపినట్లు షేక్ హుస్సేన్ సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ దష్టికి తీసుకువచ్చారు స్పందించిన సబ్ కలెక్టర్ వెంటనే తహశీల్దార్ మాట్లాడి ఫారెస్ట్ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములలో ఉన్న ఆక్రమణలను తక్షణం తొలగించాలని ఆదేశించారు.



సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

21న మామిడి సాగుపై సెమినార్

ప్రజాశక్తి-కందుకూరు : మామిడి పంటపై కందుకూరు కెవికెలో ఈనెల 21న జిల్లా స్థాయి క్రాప్ సెమినార్ జరుగుతుందని నెల్లూరు జిల్లా ఉద్యానవ నశాఖాధికారి తెలిపారు. ఈ సెమినార్‌లో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పాల్గొని మామిడి సాగు, పురుగులు, తెగుళ్ళు పైన రైతులకు శిక్షణ ఇస్తారు. మామిడి కోత అనంతరం చేపట్టవలసిన జాగ్రత్తలు,మార్కెటింగ్ అవకాశాల గురించి తెలిపారు.

బల్లలు బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో సోమవారం శారద మెడికల్స్ నల్లమల్లి వీర వెంకట రంగ ప్రసాద్ కుమారుడు పథ్వీష్ సహాయంతో ఒక బల్ల ,శ్రీ సాయి సౌందర్యలహరి మందిర్ మోపాడు వారి సహకారంతో ఒక బల్లను టి ఆర్ ఆర్ జూనియర్ కాలేజీ గ్రౌండ్లోని బాస్కెట్బాల్ కోర్టులో బహూకరించారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

'నెల్సా' నూతన కమిటీ ఎన్నిక

నెల్లూరు : నగరంలోని కష్ణచైతన్య జూనియర్ కాలేజ్ లో జరిగిన న్యాయ విద్యార్థుల సదస్సులో నెల్సా (నెల్లూరు లా స్టూడెంట్స్ అసోసియేషన్) అధ్యక్ష , కార్యదర్శులుగా కె.దేవప్రియ, జి.సుధీర్ , ఉపాధ్యక్షులుగా రవి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా, అధ్యక్షులు కె.దేవప్రియ మాట్లాడుతూ, విఆర్ న్యాయ కళాశాలలో ,విద్యార్థుల సౌకర్యార్థం సెమినార్ హాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.న్యాయ కళాశాలలో గర్ల్స్ పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా కఠినచర్యలు తీసుకోవాలని, న్యాయ కళాశాలలో, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తామన్నారు..నెల్సా కమిటీ సభ్యులుగా రవి రెడ్డి, రాణా ప్రతాప్, సాయి, సుజిత్,ప్రియాంక,కష్ణ,సుమంత్, రమేష్, అపరంజి, సాయి,ఆసిఫ్,జ్యోతి, వినయ్,హిమబిందు,పావని,సనత్ తదితరులు ఎన్నికయ్యారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిఐటియు ,ఏఐటియుసి నాయకులు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష ను సోమవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న మున్సిపాలిటీ జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వచ్చే సిఎల్ లను సక్రమంగా ఇవ్వాలని, పిఎఫ్, హెల్త్ కార్డులకు సంబంధించి ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనంద మోహన్, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, ఏఐటీయూసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ, నాయకులు పులి నాగేశ్వరరావు, సిఐటియు అనుబంధ మున్సిపల్ నాయకులు ఎద్దు కొండమ్మ, దార్ల శేషమ్మ, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు


తాగునీరు సరఫరా చేయండి..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం 20వ వార్డు పడమర మంగలిపాలెం లో నివసిస్తున్నా ప్రజలకు గత వారం రోజులుగా నీటి సరఫరా జరగడం లేదని మున్సిపల్ కమిషనర్ కే అనూష కి వినతి పత్రం సోమవారం ఇవ్వడం జరిగింది. గత 20 రోజులుగా కొళాయిలకు నీరు అరకొరగా వస్తున్నప్పటికీ వారం రోజుల నుంచి పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరగలేదని దాంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ కి ఇచ్చిన వినత పత్రంలో పేర్కొన్నారు. రక్షిత మంచినీటి పథకం నీరు రాకపోగా 20 అవార్డు పడమర మంగళ పాలెం లో ఉన్న బోర్లు అన్ని చెడిపోయి పని చేయడం లేదని వినతిపత్రంల పేర్కొన్నారు. నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు నీరు అందుతుందా లేదనేది పర్యవేక్షించటం లేదని కూడా కమిషనర్ దష్టికి తీసుకువెళ్లారు. నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. చెడిపోయిన బోరులు అన్నింటిని రిపేరు చేయిస్తామని చెప్పారు. కమిషనర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నాదెళ్ళ కోటేశ్వరరావు నాదెళ్ళ మల్లేశ్వరి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ఏర్పాటు సరికాదు

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి రాష్ట్ర కార్యాలయంలో కందుకూరు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకు నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం వినత పత్రం అందజేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో కందుకూరు తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని కందుకూరు నియోజకవర్గ అభివద్ధి కమిటీ ప్రతినిధులు పొడపాటి శీను, తోకల వెంకటేశ్వర్లు ,పాలేటి కోటేశ్వరావు తదితరులు వినతి పత్రం అందజేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు పెట్రోల్ బంకులు నిర్మించేందుకు అనుమతి ఇచ్చారని, ఆ ప్రాంగణంలో ప్రభుత్వ కార్యాల యాలు అధికంగా ఉన్నాయని, పురాతన వక్షాలు ఉన్నాయని, గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.






వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీధర్

మనీస్కీమ్ నిందితులు అరెస్ట్


ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో సంచలనం కలిగించిన సుమారు రూ.78,35,92,126 కోట్లు షేర్‌మార్కెట్ మనీస్కీమ్‌లోని నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఎ-1 షేక్.మహబూబ్ సుభాని, ఎ-2 యలసిరి బ్రహ్మానందంలను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి శ్రీధర్ తెలిపారు. సోమవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి శ్రీధర్, రూరల్ సిఐ జి.రాజేశ్వరరావు, ఒకటో పట్టణ సిఐ ఫిరోజ్, రెండవ పట్టణ సిఐ గిరిబాబు తన సిబ్బందితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వివరాలను వెల్లడించారు. కావలి మండలంలోని గౌరవరం దగ్గర ఎన్‌హెచ్ -16 సమీపాన లారీ పార్కు వద్ద 16వ తేదీ రాత్రి ఎ-1 నిందితుడు షేక్ మహబూబ్ సుభాని, ఎ-2 నిందితుడు యలసిరి బ్రహ్మానందంలను అరెస్టు చేసినట్లు తెలిపారు. మనీస్కిన్ బ్యాంకు ఖాతాలలో ఉన్న రూ.5,35,92,126లను సీజ్ చేసినట్లు తెలిపారు. రూ.5,74,51,00 ఆస్తులను గుర్తించామని తెలిపారు. రూ.28,48,600 రూపాయలను గుర్తించామని తెలిపారు. మనీస్కీమ్ నిర్వాహకుడు ప్రధాన నిందితుడు షేక్.మహబూబ్ సుభాని బాపట్ల జిల్లా, సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందినవారని తెలిపారు. ఆన్‌లైన్ షేర్‌మార్కెట్ ట్రేడింగ్ ముసుగులో ప్రజలను మభ్యపెట్టి, మొదట కాకినాడలో వ్యాపారం ప్రారంభించి, కోట్ల రూపాయలు ప్రజలతో ఏజెంట్ల ద్వారా కట్టించుకొని పారిపోయారని తెలిపారు. కాకినాడ పోలీస్ స్టేషన్లో ఒక చీటింగ్ కేసు సుభానిపై నమోదైందని తెలిపారు. తరువాత తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో షేర్‌మార్కెట్ ట్రేడింగ్ వ్యాపారం ముసుగులో కోట్ల రూపాయలు ప్రజలతో ఏజెంట్ల ద్వారా కట్టించుకొని పారిపోయారని తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. పోలీసుల కంటపడకుండా తప్పించుకుని తిరుగుతూ ఎక్కడ అరెస్టు కాకుండా 2021 నవంబర్లో కావలికి వచ్చి ముసునూరు ప్రాంతంలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని తన చీటింగ్ మనీస్కీమ్ వ్యాపారం ప్రారంభించారని తెలిపారు. తన మాటల గారడీతో ఏజెంట్లను తయారు చేసుకుని ప్రజల చేత కోట్ల రూపాయలు కట్టించుకుని మరో రెండు నెలలలో పారిపోదామని ప్రయత్నం చేశారని గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. షేర్ మార్కెట్ ట్రేడింగ్ చేయకుండా షేర్లు కొంటున్నట్లు అమ్ముతున్నట్లు నమ్మించి ప్రజలను మోసం చేశారని తెలిపారు. ఈ కేసులో మరో 15మంది నిందితులు ఉన్నారని, వారినికూడా త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసును కేవలం 12 రోజులలో సుమారు రూ.12 కోట్ల రూపాయలను రికవరీ చేసి ప్రధాన నిందితులను అరెస్టు చేసి కేసు గుట్టురట్టు చేసిన రూరల్ సిఐ జి.రాజేశ్వరరావును ప్రత్యేకంగా డిఎస్‌పి శ్రీధర్ అభినందించారు.

హుస్సేన్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా నియమితులైన ముతుజా హుస్సేన్‌కు సోమవారం ఎంఆర్‌పిఎస్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య ఎస్‌సిసెల్ మండల నాయకులు గడ్డం హజరత్ పలువురు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి వచ్చిందనే సంబరపడి పోకుండా అందరికీ ఆదర్శప్రాయంగా నిలబడాల బడుతూ వైసిపి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువ నాయకుల అభినవ్‌రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఆయనకు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ పదవి ఆయనకు వచ్చేందుకు కృషి చేసిన పెద్దాయన మేకపాటి రాజమోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి అభినవ్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు కంచుపాటి సూరి, కన్నెమరకల పెంచలయ్య, పవన్‌కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : అవగాహనతోనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యపడుతుందని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.గంగాధర్ పేర్కొన్నారు. పట్టణంలోని బిఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యాచారచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సిఐ బహుమతులు అందజేశారు. అనంతరం సిఐ గంగాధర్‌ను కళాశాల కరస్పాండెంట్ నరసింహనాయుడు శాలువాతో సత్కరించారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : మండలంలోని పడకండ్ల గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. నలుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.10,500 నగదు, నాలుగు మోటర్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జిలాని తెలిపారు. ఈ దాడిలో కానిస్టేబుల్ శ్రీనివాసులు రెడ్డి, కేశవ పాల్గొన్నారు.

అనాథ మహిళకు ఆశ్రయం

ప్రజాశక్తి-బిట్రగుంట : అనారోగ్యంతో తన వారెవ్వరూ ఆదరించక వైద్యం చేయించుకునే శక్తి లేక ఆకలితో అలమటిస్తూ కోవూరు దగ్గర రోడ్డుపై పడిపోయి ఉన్న వెంకటరమణమ్మ 30యేళ్ల మహిళను స్థానిక ఆశావర్కర్ ద్వారా విషయం తెలుసుకున్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి రావు, భవాని ఆశ్రమం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సింహాద్రిరావు మాట్లాడుతూ అనారోగ్యంతో అన్నం కూడా తినలేకున్న వెంకటరమణమ్మకు వైద్యం చేయించి కోలుకున్న తరువాత తన పూర్తి వివరాలు కనుక్కుంటామని, తన బంధువులు ఎవరు రాకపోతే కన్న బిడ్డలా చూసుకుంటామని తెలిపారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని అయ్యవారిపల్లి గ్రామములో రైతు సేవాకేంద్రంలో సోమవారం మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి ఎపి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రస్తుతం పట్టా భూమి కలిగిన రైతులకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని రకాల భూముల అనుభవదారులకు అవకాశం కల్పిస్తామని, ఈ రైతులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వబడుతుందని మండల వ్యవసాయాధికారి తెలిపారు. ప్రభుత్వ రాయితీ పథకాలు పొందాలంటే ఈ యూనిక్ ఐడి నెంబర్ తప్పనిసరిగా ఉండాలని రైతులను కోరారు.

అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కావలి : ఎపి నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ పిజీ కళాశాలలో "అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్" 25వ తేదీ నుండి ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్, ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నామన్నారు. ఈ శిక్షణ కాల పరిమితి 3 నెలలు ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో చేరబోవు విద్యార్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు గరిష్ట వయసు 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. వీరి విద్య అర్హతలు టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ డిగ్రీ కనీస విద్యార్హత టెస్ట్ తప్పనిసరిగా పాస్ అయి ఉండాలన్నారు. ఈ శిక్షణ రిజిస్ట్రేషన్ చేసుకునేవారు వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ 6301543185 మొబైల్‌ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ సమస్యలను పూర్తి చేస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో ఉన్న విద్యుత్ సమస్యలను పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ అధికారి జబరాయ పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో సోమవారం పాడైపోయిన విద్యుత్ స్తంభాలను తీసి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోగోలు మండల విద్యుత్ శాఖ అధికారి జబ రాయా మాట్లాడుతూ బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ గ్రామం, నాగరాజు గుడి వద్ద 9 విద్యుత్ స్తంభాలు, పెట్రోల్ బంకు వద్దన ఎంపిపి పాఠశాల వద్ద మూడు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని, వాటికి విద్యుత్ లైన్లను ఇచ్చామని తెలిపారు. బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలపై ఎఇ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలు మరమ్మతులు చేయడం పట్ల విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, పాడి పరిశ్రమ రైతు నేతాజీ, గ్రామస్తులు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

పలుచోట్ల సెక్టార్‌ల ఎదుట ధర్నా నిర్వహణ, అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన యూనియన్ నాయకులు



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కావలి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కావలి ప్రాజెక్టులోని అంగన్‌వాడీ వర్కర్లు ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనాబేగం మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పడి 50యేళ్లు పూర్తయిందన్నారు. అంగన్‌వాడీ వ్యవస్థలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యలు ఇప్పటికీ పరిష్కరించడం లేదన్నారు. తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేయిస్తున్నారన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. మెనూ ఛార్జీలు పెంచలేదని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వటం లేదని, వంట కోసం ఉచితంగా గ్యాస్ సరఫరా చేయలేదన్నారు. సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరు తొలగించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఈ ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో దశల వారీ ఆందోళనలకు సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు గౌరవ అధ్యక్షులు పి.పెంచలయ్య, వై.కృష్ణమోహన్, సుభాషిణి, విజయలత, వెంకటరమణమ్మ, హిమబిందు, జ్యోతిలక్ష్మి, సౌజన్య, ఆశ, నిర్మల, శాంతకుమారి, కళావతి తదితరులున్నారు.



ఇందుకూరుపేటలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీ వ్యవస్థలో పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సమస్యలు తీర్చాలంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్‌లకు చేసిన 42 రోజుల సమ్మె కాలంలో గత ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందాలను జిఒలు ఇచ్చి అమలు అమలు చేయాలన్నారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారిబోయిన రాజా, మండల సిఐటియు అధ్యక్షులు చాన్‌బాషా, సిపిఎం మండల కార్యదర్శి కోటేశ్వరరావు, దయాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని ఆత్మకూరు సిడిపిఒ కార్యాలయం ఎదుట సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. యూనియన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా తమ సమస్యల పరిష్కారం కోసం సుమారు 250మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి హజరత్తయ్య, నాయకులు మహేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి పి.రాధమ్మ, యూనియన్ ప్రాజెక్టు కమిటీసభ్యులు కె.రమణమ్మ, టి.సునీత, షేక్ హమీద, జి సుప్రజ, సెక్టార్ లీడర్లు సుప్రజ, విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, భారతి, కుసుమ, వేణు మాధవి, జమీల, నాగరత్న, విజయలక్ష్మి, పుష్పకళ, రుతమ్మ పాల్గొన్నారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్లి అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, ప్రాజెక్ట్ నాయకురాలు లక్ష్మి, మర్రిపాడు సెక్టార్ నాయకురాలు పద్మ మాట్లాడారు. అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఒ పద్మావతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మర్రిపాడు మండల కార్యదర్శి రహంతుల్లా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.సుబ్బమ్మ, పి.రమా దేవి, నూర్జహాన్, అరుణ, సుజాత, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వింజమూరులో..

ప్రజాశక్తి-వింజమూరు : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని మండల సిఐటియు కార్యదర్శి డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శారద, మంజుల, మమత, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తుళ్లూరు గోపాల్

22న 'చలో నెల్లూరు'

- జయప్రదానికి చేయాలని కౌలురైతుసంఘంపిలుపు

ప్రజాశక్తి ఇందుకూరుపేట

రైతులకు మద్దతుగా ధాన్యానికి గిట్టుబాటు ధర సాధించుకునేందుకు 22న చేపట్టే చలో నెల్లూరు ప్రదర్శనలో రైతులు, కౌలు రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లాకార్యదర్శి తుళ్లూరు గోపాలయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరకు బోనస్‌గా రాష్ట్ర ప్రభుత్వం రూ.500ను అదనంగా జతపరిచి రైతులకు ఇవ్వాలన్నారు. జిల్లాలో పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలన్నారు. రైతుల వద్ద కనీస మద్దతు ధర కంటే రూ.300 తగ్గించి వ్యాపారస్తులు, దళారీలు కుమ్మక్కై, రైతు కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. గిట్టుబాటు ధర ఇవ్వకపోగా, కనీస మద్దతు ధర కూడా ఇవ్వడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. వాతావరణ పరిస్థితులు రీత్యా పంట పొలాలు దిగుబడిదాకా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా రైతులపై చిన్నచూపుతో వ్యవహరిస్తుందన్నారు. ఏదేమైనా రైతులపై ప్రభుత్వం పెద్దమనసు చేసుకొని ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు తిక్కవరపు సుధాకర్ రెడ్డి, వెన్ను వేణు, తదితరులున్నారు.

జర్నలిస్ట్‌పై దాడి హేయం



ప్రజాశక్తి-బిట్రగుంట


పార్వతీపురంలో ప్రజాశక్తి జర్నలిస్ట్ రామారావుపై దాడి చేయడం హేయమైన చర్య అని బోగోలు మండలం సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయనతోపాటు, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గడ్డం మాల్యాద్రి, జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షుడు రావి మాల్యాద్రి, ప్రాంతీయ కమిటీ రైతునాయకులు పోట్లూరి శ్రీనివాసులు, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ పాల్గొని మాట్లాడారు. మన్యం జిల్లా శ్రీకాకుళం, పార్వతీపురం నియోజకవర్గంలో వార్తలు సేకరించడానికి వెళ్లిన ప్రజాశక్తి రిపోర్టర్ రామారావుపై మండల అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేసి చంపేస్తానంటూ బెదిరించడం దారుణమని, దానిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ ఘటనలో దాడి చేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సంగం : సంగం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సోమవారం డిసిఒ గుర్రప్ప, టిడిపి నాయకులు కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఇఒ దస్తగిరి, టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, సంగం, పెరమన సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, రాజారెడ్డి, పట్టాభిరామిరెడ్డి, కర్నాటి చరణ్ రెడ్డి, ఉక్కాల శ్రీనివాసులు, కాకు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫిలిప్‌బ్రూనో వర్థంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



సత్యాన్వేషణ కోసం శాస్త్ర విజ్ఞాన ప్రచారం కోసం ప్రాణ త్యాగం చేసిన ఫిలిప్పోబ్రూనో వర్థంతిసభను సోమవారం జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్‌ఆర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిచారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 35యేళ్లుగా సమాజంలోని మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌పై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందు కోసం కృషి చేస్తూ ఉందన్నారు. తదుపరి బ్రూనో వర్థంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంప్రదాయక ప్రపంచం వారసత్వాన్ని, భారతదేశ ఖగోళ శాస్త్రజ్ఞులు ఆర్యభట్టు, వరాహ మిహిరుడు వంటి శాస్త్రవేత్తల గురించి, భూ కేంద్రక సిద్ధాంతం గురించి, సూర్యకేంద్రక సిద్ధాంతం గురించి, ఖగోళ శాస్త్రంలో జరిగిన విప్లవం గురించి, అరిస్టాటిల్, న్యూటన్, కెప్లర్, కోపర్నికస్, టాలేమీల గురించి, తాను నమ్మిన సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం కోసం సత్యాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం ప్రాణాలు త్యాగం చేసిన బ్రూనో గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి సీనియర్ నాయకులు షేక్.సంధాని బాషా, జెవివి మండల ప్రధాన కార్యదర్శి ఎస్.మురళికృష్ణ, పాల్గొన్నారు.

దళితులపై పెత్తందారుల ఆగడాలు

- కలెక్టర్, ఆర్‌డిఒకు మురగళ్ల దళితుల వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



సిపిఎం ఆధ్వర్యంలో ఆర్‌డిఒకు ఫిర్యాదు చేస్తున్న దళితులు

పెత్తందారులు చేసే ఆగడాలు తాళలేక మురగళ్ళ గ్రామ దళితులు కలెక్టర్, ఆర్‌డిఒలకు వారి సాదకబాధలను తెలియజేశారు. మండలంలోని మురగళ్ళ గ్రామపెద్ద చెరువులో చేపల పెంపకం రక్షణగా వేసి ఉన్న ప్లాస్టిక్ వలలను తొలగించకుండా తగు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్, ఆర్‌డిఒ బి.పావనికి సోమవారం స్పందనలో మురగళ్ళ దళితులు సిపిఎం పట్టణశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మురుగళ్ల గ్రామానికి చెందిన దళితులమైన తమ జీవనోపాధి కోసం ఎపి ప్రభుత్వం వారి ద్వారా చట్టబద్ధంగా 2012 ఏడాది రిజిస్ట్రేషన నెంబర్-86 ద్వారా ఎస్‌సి మత్స్యకార సొసైటీగా ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి గ్రామపెద్ద చెరువులో చేపలు పెంచుకునేందుకు పంచాయతీకి ప్రతి సంవత్సరం రూ.7వేలు చలానా రూపంలో లీజు చెల్లించి చేపలు పెంచుకుంటూ ఉపాధి పొందుతున్నామన్నారు. చెరువు వద్ద చేపల పెంపకం కోసం చెరువు తూము వద్ద కాల వద్ద ప్లాస్టిక్ వలలు ఏర్పాటు చేసుకొని ఉన్నామని, తాము ఏర్పాటు చేసుకున్న వలలను రైతులు పంట కాలువలకు నీటి ప్రవాహాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ వలలో అమర్చుకున్నామ న్నారు. ఈ ప్రక్రియ గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామ చెరువులో చేపలపెంపకం సజావుగా జరుగుతుందని, కానీ గ్రామంలోని పెత్తందారులు తాము అమర్చిన వలలను తొలగించ డంతో లక్షలాది రూపాయలు విలువ చేసి చేపలు తూము ద్వారా బయటికి వెళ్లి పోయాయన్నారు. దాంతో తమకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ చేపల పెంపకంపైనే తమ దళిత కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. కాబట్టి చెరువులో చేపల పెంపకానికి రక్షణగా వేసి ఉన్న ప్లాస్టిక్ వలలను తొలగించకుండా తగు ఆదేశాలివ్వాలని ఆర్‌డిఒను కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మురుగళ్ల దళితులు యాకోబు, పెంచలకృష్ణయ్య, పెంచల ప్రసాద్, మల్లెం కొండయ్య, కృపారావు, బాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసన



ప్రజాశక్తి-కావలి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని, అందుకు వామపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా నిరసన పిలుపునిచ్చిన సందర్భంగా సోమవారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన నిర్వహించినట్లు నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేకూరేది కాదన్నారు. బడా కార్పొరేట్‌లకు వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చే విధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్లో రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలు కూడా ఎక్కడా ప్రస్తావన రాలేదని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూ ఉందన్నారు. ఈ బడ్జెట్ చూస్తే తెలుస్తుందన్నారు. పేదలపై భారాలు ధనవంతులకు లాభాలు చేకూరే విధంగా ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా ఈ నిరసనలు తెలియజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, జి.మధుసూదన రావు, సిపిఐ నాయకులు కె.నాగరాజు, డి.దర్గా బాబు, స్త్రీ విముక్తి సంఘటన నుండి ఎల్.శ్యామల, ఆర్.ఎస్.పి. నాయకులు రవికాంత్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన కేటాయించకుండా జరిగిన అన్యాయంపై సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలుశాఖల నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని ములుమూడి, పొట్టేపాలెం, సౌత్‌మోపూరు, వెల్లంటి, దొంతాలి గ్రామ సచివాలయాల్లో సచివాలయం కార్యదర్శులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరి తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సామాన్య ప్రజానీకానికి తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకానికి విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గించారని, ఇది అన్యాయమని వెంటనే నిధులను పెంచి బడ్జెట్‌కు సవరణ చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, బాలు, ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, అట్లా అనిల్, ఎస్‌కె. అబ్దుల్లా, ఎడవల్లి రమణయ్య, విరువూరు వెంకట రమణయ్య, పి మనోహర్, పలిగల రమణయ్య, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్, వన్న రామచంద్రయ్య, పాదర్తి మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరం-భైరవకోన బస్సు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి



శివరాత్రి సందర్భంగా పుణ్యక్షేత్రాల అభివృద్ధిలో తొలి అడుగుగా సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో భైరవకోన వయా సిద్ధేశ్వరం బస్సు సర్వీసును ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సు ద్వారం దగ్గర రిబ్బన్ కటింగ్ చేసి, జెండా ఊపి, బస్సును స్టార్ట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆర్‌టిసి డిపోను సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్‌టిసి చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సహకారంతో, భక్తుల కోరిక మేరకు, అవసరం దృష్ట్యా బస్సు సర్వీసును, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిహెచ్ బయన్న, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, బొజ్జ నరసింహులు రాజా, నరసింహులు మట్ల లక్ష్మయ్య, యువనాయకులు సంధాని, సాయి, నాగిళ్ళ రవి, హరీష్, నాయకులు పాల్గొన్నారు.

కొండేపి డ్రెయిన్ నిర్వాసితులకు పరిహారమివ్వాలి

ప్రజాశక్తి-కావలి



కొండేపి డ్రెయిన్ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం కానీ, భూములకు బదులు వేరొకచోట ప్రభుత్వ భూమి ఇప్పించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్.డి.ఒ. కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్.డి.ఒ. ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ తాళ్లపాలెం హరిజనులకు తాళ్లపాలెం గ్రామ సర్వే నెంబర్ 966లోని మాగాణి భూమిని ఒక్కొక్కరికి తలాఒక ఎకరా, లేదా 70 సెంట్లు, భూమిని సాగు చేసుకొమ్మని ఇచ్చి ఉన్నారని తెలిపారు. సదరు భూమిని తమ పూర్వీకులు ఎంతో ఖర్చుపెట్టి, చాకిరీ చేసి బాగుంది చేసుకొన్నారని తెలిపారు. కొండేపి డ్రెయిన్‌కు కావాల్సిన భూమి ఉన్నా కూడా, మరో 40 ఎకరాల భూమిని ప్రభుత్వం వారు మార్కింగ్ చేశారని, అందులో తమ భూములున్నందున, తమకు నష్ట పరిహారం ఇవ్వాలని, లేదా తమ భూమికి ప్రత్యామ్నాయంగా వేరొక చోట సాగు యోగ్యమైన భూమిని ఇప్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారని మాల్యాద్రి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణ, జి.విజయలక్ష్మి, అరుణ, జ్యోతి, ఎ.సురేఖ, గిరిజమ్మ, జీవిత, బుజ్జమ్మ, సుజాత, జి.బుజ్జమ్మ, అరుణ, ఎ.ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఆర్‌టిసి బస్సు - బైక్ ఢీకొని ఒక వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని జడదేవి సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఆర్‌టిసి బస్సు గువ్వాడి, బోయమడుగుల మీదుగా వరికుంటపాడుకు వెళ్తుండగా జడదేవి నుండి కాంచెరువు గ్రామానికి చెందిన మందలపు కొండపు నాయుడు కాంచెరువు గ్రామానికి బైక్‌పై వెళుతుండగా గువ్వాడి గ్రామ సమీపంలో మలుపు వద్ద పొగమంచు కారణంతో వాహనాలు కనిపించక ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీకొన్నాయి. దాంతో బైక్‌పై వెళుతున్న మందలపు కొండపనాయుడుకు తలకు స్వల్ప గాయాలయ్యాయి. ఆయనను స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన ఆదివారం సా యంత్రం చోటుచేసు కుంది. వివరాల మేరకు.. తోటపల్లిగూడూ రు మండలం వెంకన్నపా లెం పట్టపు పాలెం గ్రామానికి చెందిన మత్స్యకా రుడు పొన్నూరు వెంకటేశ్వర్లు (50) ఆదివారం చేపల వేట కోసం సము ద్రంలోకి వెళ్లడం జరిగింది. రాత్రికి కూడా వెంకటేశ్వర్లు తీరానికి చేరు కోలేదు. దాంతో వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు సముద్రంలో గల్లంతు అ యి ఉంటాడని అటు గ్రామస్తులు, ఇటు కుటుంబ సభ్యులు భావిస్తున్నా రు. వెంకటేశ్వర్లు కోసం కుటుంబ సభ్యులు రాత్రం తా సముద్రం తీరం వెతికినా వెంకటేశ్వర్లు జాడ తెలియలేదు. సాయంత్రం సముద్ర తీరానికి శవం కొట్టుకొచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని వావిళ్ల గ్రామ సచివాలయంలో మంగళవారం ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. ఈ ఆధార్ కేంద్రంలో ఆధార్‌కు సంబంధించిన పేరు మార్పులను ఫోన్ నెంబర్లను లింక్ చేయడం ఏ తప్పులున్న సరిచేసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేడే రోడ్ల విస్తరణ

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని విడవలూరు సినిమా హాల్ సెంటర్ నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు రోడ్ల విస్తరణ చేయ డం జరుగుతుందని తహశీల్దార్ చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలి పారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముం దుకు రావడంతో మెయిన్ రోడ్లను వెడల్పు చేయడం జరుగుతుందని, గ్రామం అభివృద్ధికి నోచుకోనుందని తెలిపారు.

డిజైన్ స్టూడియో ద్వారా సాంకేతిక సేవలు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం సిఎస్ఇ విద్యార్థి వి. సాయితరుణ్ తన సృజనాత్మకత ప్రతిభతో డి.జైన్. స్టూడియో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ కెజె సందిప్‌కుమార్ మాట్లా డుతూ ఈ విద్యార్థి ప్రారంభించిన డి. జైన్. స్టూడియో ఇతర విద్యార్థులకు వ్యవస్థాపక స్ఫూర్తిని అందిస్తుం దన్నారు. ఈ సేవలను జిల్లా పోలీస్ యంత్రాం గం కూడా వినియోగిం చుకుంటున్నా రన్నారు. ఈ సందర్భంగా సిఎస్‌సి విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థి సాయితరుణ్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని వినియోగించి వివిధ రంగాలకు సాంకేతిక సేవలను విస్తరించడం అభినందనీయ మన్నారు. ఇతర విభాగాధిపతులు, అధ్యాపక బృందం సాయితరుణను ప్రత్యేకంగా అభినందించారు.

చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు: ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు పంచాయతీ. పరిధిలోనే చెర్లో గాంధీ సంఘం గిరిజన ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసే ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మధ్యాహ్నం భోజన పథకం అందించే ఏజెన్సీ నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అమలు చేయడమే కాకుండా నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొ న్నారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

- నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు



వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ అంశాలు, హౌసింగ్, ఉపాధి హామీ, పశుసంవర్ధక శాఖ, పి జి ఆర్ ఎస్, ఏపీ సేవ పోర్టల్ అర్జీల పరిష్కారం ఎంఎస్ఎం ఈ సర్వే, పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీఓలు, తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ వారాంతపు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యలను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. ల్యాండ్ గ్రాబింగ్, గవర్నమెంట్ అసైన్మెంట్ ల్యాండ్స్, మ్యూటేషన్లు మొదలైన రెవెన్యూ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తహశీల్దార్లకు సూచించారు. పి జి ఆర్ ఎస్, ఎఫ్ లైన్ సర్వే, ఏపీ సేవ పోర్టల్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. భూముల రీసర్వేకి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాల న్నారు. ఎఫ్ లైన్ సర్వే అప్లికేషన్లు ఒకటి కూడా పెండింగ్లో ఉండకూడదన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమైన మండలాల్లో ఈ కేవైసీ, ఈ క్రాప్ పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి విలేజ్ లో ప్రభుత్వ భూమిని గుర్తించి వివరాలను త్వరగా అందించాలని వీఆర్వోలు, తాసిల్దారులు, ఆర్డీవోలకు సూచించారు. ఉపాధి హామీ పనుల వేగం పెంచాలని, ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దష్టి సారించా లన్నారు . చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని, ఉపాధిప నుల్లో నిర్లక్ష్యం ప్రదర్శి నస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించా రు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని, ఈ మేరకు హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దష్టిపెట్టాల న్నారు. దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. పీఎంఏవై 2.0 డిమాండ్ సర్వేను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ లేదని, పశుసంవర్ధక శాఖ అధికారులు, డాక్టర్లు అన్ని కోళ్ల ఫారాలను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇతర జిల్లాల నుంచి వచ్చే కోళ్లను కూడా చెక్ పోస్ట్ లు పెట్టి తనిఖీ చేసి ఆరోగ్యకరంగా ఉన్నట్లయితేనే అనుమతిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ జెడి రమేష్ తెలిపారు. ఉడికించిన చికెన్, కోడిగుడ్లు ఎటువంటి అనుమానాలు తావు లేకుండా ప్రజలు తీసుకోవచ్చుని, దీనిపై అవగాహన కూడా కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలో బర్డ్ ఫ్లూ వదంతులను ఎవరు నమ్మవద్దని, తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ ఉదయ భాస్కర్, జెడ్‌పి సిఇఒ విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, హౌసింగ్, డ్వామా పీడీలు వేణుగోపాల్, గంగా భవాని, , విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇలు విజయన్, వెంకట రమణ, డిఇఒ బాలాజీ రావు, డిసిఒ గుర్రప్ప, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-ఉలవపాడు

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రాజెక్టు కార్యాలయం వద్ద సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు రాష్ట్ర కమిటీలు పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి అనేక సందర్భాలలో, అంగన్ వాడీ సమస్యలను మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చిన కూడా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తామని వాగ్దానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన వాగ్దానాన్ని విస్మరించారని తెలిపారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా మార్చాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ తోకూడిన వినతిపత్రాన్ని సిడిపిఒ కార్యాలయంలో సూపర్‌వైజర్ పూజాల. నాగలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.వి.బీ కుమార్, ప్రాజెక్ట్ లీడర్ సి.హెచ్ ఇందిరావతి, గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టెం. వెంకయ్య తదితరులు పాల్గొ ని మాట్లాడారు. ప్రజానాట్యమండలి గాయకుడు పాలకుర్తి నాగేశ్వ రావు, విప్లవ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్లు పద్మజ, సిహెచ్ పద్మజ ,అమర గీత, చెడి తోటి ప్రభావతి, మాధవి, నిర్మల, గీత, తిరుపతమ్మ, సుగుణ, బుజ్జమ్మ, కుమారి, శ్రీదేవి, శేషమ్మ ,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ఆక్రమణలో శ్మశాన స్థలం



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడు రామకృష్ణాపురం గిరిజన కాలనీ 1979 సంవత్సరంలో ఏర్పడిందని, కాలనీ ఏర్పడిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం అధికారులు దగ్గరలో రాళ్లకట్ట పొలంలో రెండు ఎకరాలు స్థలాన్ని శ్మశానానికి కేటాయించారని సిపిఎం మండల సీనియర్ నాయకురాలు పొన్నం రామలక్ష్మ తెలిపారు. ప్రస్తుతం శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మయ్య అనే రైతుల ఆక్రమించి జామాయిలు మొక్కలు వేశారని సోమ వారం అరేడుట్టు కరేడు2 సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ తిరపతియ్యకు వినతి పత్రం అందజేశారు అనంతరం సచివాలయం కార్యదర్శి భాస్కరరావు మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని శ్మశాన స్థలం ఆక్రమించి జామాయిలు వేసిన రైతులపై చర్యలు తీసుకొని ఆక్రమణలను తొలగించి సర్వే చేసి తిరిగి ఆ స్థలాన్ని గిరిజనులకు అప్పజెప్పాలని సిపిఎం కమిటీ కార్యదర్శి జి.వి.బి కుమార్ కోరారు. ఈ విషయమై రామకృష్ణ పురం గిరిజనులు పలు సందర్భాల్లో సచివాలయం కార్యదర్శి, ఉలవపాడు మండల తహశీల్దార్‌కు తెలియజేసినప్పటికీ ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలూ లేవని పేర్కొన్నారు. అధికారులు జోక్యం చేసుకొని ఆక్రమణలను తొలగించకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతారని హెచ్చరించారు. ఈరోజు ఆక్రమణలకు గురైన థరేడు రామకృష్ణాపురం గిరిజన శ్మశానం స్థలాన్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు విషయాన్ని తెలియజేసి అక్రమ ఆక్రమణదారులపై ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం సీనియరు నాయకులు శాఖ కార్యదర్శి కత్తి సుజాత, చేవూరి లోకేశ్వర రావు, సిపిఎం నాయకులు మల్లవరపు లలితమ్మ, యాటగిరి సారమ్మ,చేవూరి రుపినమ్మ, కత్తి వెంకాయమ్మ, కత్తి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

ప్రజాశక్తి -నెల్లూరు

వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం మైనార్టీ నేత సయ్యద్ సమీ పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నగరంలోని స్థానిక కోటమిట్ట యూసుఫ్పియా మసీదు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నగరానికి చెందిన ముస్లిం ఐక్యవేదిక సభ్యులు సోమవారం ప్రదర్శన నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సమీ హుసేని మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. జాయింట్ పార్లమెంట్ కమిటీ రిపోర్ట్ ప్రతిపక్ష ఎంపీల గొంతు నొక్కి రాజ్యసభలో ఆమోదించడం దురదష్టకరమని, జె పి సి ప్రతిపాదనలోని 44 ప్రతిపాదనలో ఒక్కటి కూడా ఆమోదించకపోవడం దురుద్దేశంతో కూడుకున్నదన్నారు, రాష్ట్రంలోని ఎన్ డీ ఏ కూటమి భాగస్వామ్య ఎన్నికల అప్పుడు ముస్లింలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారని ఈ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించా లన్నారు. మార్చి 10వ తేదీ ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్షాలు వెల్లడిస్తున్న అంశాలను పరిగణలలోకి తీసుకోవాలని లేకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని తెలియజేశారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, అంజా హుస్సేనీ, జుబేర్ ,జియావుల్హక్, ఖలీల్, నగరానికి చెందిన ముస్లిం మత పెద్దలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పైప్ లైన్ ఆపండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: వరి కోతలు పూర్తయ్యే వరకు పైప్ లైన్ నిర్మాణాన్ని ఆ పాలని సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించారు. ముత్తు కూరు మండలం, ఆదాని కృష్ణపట్నం పోర్టు నుంచి తోట పల్లిగూడూరు మండలం మీదుగా హైదరాబాదుకు భా రత్ పెట్రోలియం గ్యాస్ పైప్ లైన్ నడపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పేడూరు పచ్చని పైర్లు ధ్వంసమయ్యాయి. దాంతో రైతులు సమస్యను ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి సోమవారం పైప్ లైన్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని రైతులు వరి కోతలు పూర్తి చేసే వరకు పైప్ లైన్ నిర్మాణాన్ని ఆపాలని భారత్ పెట్రోలియం ప్రతినిధులకు హుకుం జారీ చేశారు. ప్రస్తుతానికి రైతుల పరిస్థితిని గమనించి నష్టపోకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా కం పెనీ చర్యలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఈ విష యమై తాను జిల్లా కలెక్టర్, పెట్రోలియం ఉన్నతాధికా రులతో చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతానికి పైప్ లైన్ పని తాత్కాలికంగా వాయిదా పడింది. పైప్ లైన్ నిర్మాణం పనులు వా యిదా పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. చంద్ర మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సన్నారెడ్డి సురేష్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, ముత్యాల శ్రీనివాసులు, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రేవంత్ రెడ్డి, గూడూరు నారాయణ, పేడూరు రైతులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు: ఈ పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతూ యునిక్ నెంబర్ కోసం గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు దగ్గర హాజరై యునిక్ సేవలను పొందాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని మూడవ రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు యునిక్ నెంబరుకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పిఎం కిసాన్, అన్నదాత, సుఖీభవ, సున్నావడ్డీ, రుణ మాఫీ, ఈ వంట నష్టాలు మొదలైన పథకాలన్నీ యునిక్ నెంబర్ తీసుకున్న రైతులకు మాత్రమే అర్హత ఉంటుందన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులు మాత్రమే తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మగలరన్నారు. కార్యక్రమంలో ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు మెహరిసా, చైతన్య, ఉన్నారు.